నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
శుక్రవారం 08 మార్చి 2024 పేజీలు 8

రావణ సూర్య ప్రభ వాహనాల పై
# విహరించిన స్వామివార్లు


రావణ వాహనంపై కొలువుదీరిన స్వామివార్లు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవరోజు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లు సూర్యప్రభ, రావణ వాహనాలపై ఆలయ పురవీధులలో విహరించారు. గురువారం ఉత్సవాలలో భాగంగా మూల విరాట్‌లు అయిన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వరుల స్వామివార్లకు విశేష ద్రవ్య అభిషేకార్చణలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక హోమాలను నిర్వహించారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై స్వామి అమ్మవార్లనుఅలంకరించి విశేష పూజలు చేశారు. సాయంకాలం రావణ వాహనంపై పార్వతి పరమేశ్వరులను కొలువుదీర్చి ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి దంపతులచే వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మలతో పాటు ప్రత్యేక పండితుల వేద మంత్రాలతో విశేష పూజలు మిగతా 2లో




# శ్రీ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానము
## మహానంది - నంద్యాల జిల్లా



**2024 మహా శివరాత్రి బ్రహ్మోత్సవముల ఆహ్వానం**

2024 -మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవములు తేదీ:
06.03.2024 నుంచి 10.03.2014 వరకు అత్యంత వైభవముగా జరుగును.

**కార్యక్రమము వివరములు**

| తేది : వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| 06.03.2024 బుధవారం | | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 07.03.2024 గురువారం | శేష వాహన సేవ | | వ్యాఘ్ర వాహన సేవ |
| 08.03.2024 శుక్రవారం | సింహ వాహన సేవ | | వృషభ వాహన సేవ |

మహాశివరాత్రి: రాత్రి గం. 10.00ల నుంచి లింగోద్భావ కాల మహారుద్రాభిషేకము
రాత్రి గం 2.00ల నుండి శ్రీ స్వామివార్ల కళ్యాణ మహోత్సవము

| | | | |
|---|---|---|---|
| 09.03.2024 మంగళవారం | అశ్వ వాహన సేవ | | పుష్ప పల్లకి సేవ |
| 10.03.2024 బుధవారం | రావణ వాహన సేవ | రథోత్సవము | పుష్పశయనోత్సవము |
| 11.03.2024 గురువారం | మహాపూర్ణాహుతి & నాగబలి పూజ | త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం | తెప్పోత్సవము |

కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహ్మోత్సవములను ప్రత్యక్షంగా వీక్షించి సకల ఐశ్వర్యములు పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకు గాను మహోన్నత మహారాజ పోషకులు రూ. 1,00,116/-, మహారాజ పోషకులు రూ. 51,116/- , రాజపోషకులు రూ.25,116/- పోషకులు రూ. 5,116/- లు విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.



కె.చంద్రశేఖర్‌రెడ్డి
కార్య నిర్వాహణ అధికారి


బ్రహ్మ,విష్ణు దేవతలచే పూజింపబడే లింగం..నిర్మలమైన మాటలతో శోభించబడిన లింగం.. జన్మ వల్ల పుట్టే దుబాలను నాశనం చేసే లింగం.. నీకు ఇవే నా ప్రణామములు సదాశివ లింగం అంటూ ఆ పరమేశ్వరుడి ఎదుట భక్త కోటి ప్రణమిల్లుతోంది.శివరాత్రి గడియలు సమీపిస్తున్న వేళ పాతాళగంగలో భక్తి కెరటం ఎగిసిపడగా..శ్రీశైల పురవీధులు భక్తజనసంద్రంగా మారాయి. శివరాత్రి జాగరణ చేసి మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివస్తుండగా బ్రహ్మోత్సవ వైభవాన్ని చూసేందుకు రెండు కనులు చాలడం లేదు.

- మల్లన్న చెంత జాగరణకు తరలివచ్చిన భక్తకోటి
- శ్రీగిరిలో మిన్నంటిన బ్రహ్మోత్సవ సందడి
- గజ వాహనంపై ఊరేగిన శ్రీశైలేశుడు

2 లో


రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం

మహా వేడుక..
# నేడే మహా శివరాత్రి


భక్తుల నడుమ గజ వాహనంపై ఊరేగిన శ్రీశైలేశుడు

ఆర్థిక రాజకీయాలకు
# తెరలేపిన అభ్యర్థులు



2 లో

## ఉమా మహేశ్వరులను చూతము రారండి

- ప్రకృతి అందాల ఆధ్యాత్మిక క్షేత్రం యాగంటి
- నానాటికి పెరుగుతున్న నంది
- కాకులు కానరాని క్షేత్రం
- ఏకశిలలో ఉమా మహేశ్వరులు

వార్త 5లో

క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్
# రాయలసీమకు గర్వకారణం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి క్యాన్సర్ హాస్పిటల్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు రాయలసీమకు ఎంతో గర్వకారణమని రాష్ట్ర ఆర్థిక శాఖ మిగతా 2లో

- మెడికల్ కళాశాల రూపురేఖలు మార్చాం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి


క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

సూర్య

శుక్రవారం 08 మార్చి 2024

# ఆర్థిక రాజకీయాలకు తెరలేపిన అభ్యర్థులు

**కర్నూలు, సూర్య ప్రతినిధి :**

లోక్‌సభ, రాష్ట్ర శాసన సభకు ఏ క్షణాన్నైనా ఎన్నికల కమిషన్ నగారా మోగించనుంది. అధికారుల ద్వారా అందుతున్న సమాచారం మేరకు ఈ నెల 14 లేదా 15వ తేదీల్లో ఎన్నికల షెడ్యూలు విడుదల కానుందని స్పష్టమవుతోంది. ఎన్నికల షెడ్యూలు విడుదల అయితే రాజకీయాలు పూర్తి స్థాయిలో వేడెక్కనున్నాయి. ఎన్నికలకు కొద్ది రోజులు మాత్రమే ఉండటంతో అన్ని రాజకీయ పార్టీలు సమరానికి సై అంటూ క్షేత్ర స్థాయిలో సన్నద్ధమవుతున్నాయి. రానున్న ఎన్నికలు ఇరు పార్టీలకు చావోరేవో అన్న చందాన ఉండటంతో విజయం కోసం రెండు పార్టీలు అన్ని శక్తులను ఒడ్డుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో విజయం ఇరు పార్టీలను ఊరిస్తూ ఏ పార్టీకి పూర్తి స్థాయి భరోసా లేని విధంగా పరిస్థితులు ఉన్నాయి. దీంతో విజయం కోసం అన్ని రకాల ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. ఎన్నికల్లో తొలి అంకమైన అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీల రాష్ట్ర నేతలు దృష్టి సారించాయి. ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, తెలుగుదేశం పార్టీల తరపున పలు శాసన సభా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తయింది. దీంతో జిల్లా వ్యాప్తంగా రాజకీయాలు ఆయా నియోజకవర్గాల స్థాయిని బట్టి రంగులు పులుముకుంటున్నాయి. ప్రధానంగా ఆయా రాజకీయ పార్టీల తరపున అభ్యర్థులుగా ఎంపికైన నాయకులు అన్ని గ్రామాలు, వార్డుల నుంచి కీలక నాయకులను ఎంపిక చేసుకొని వారికి ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నారు. ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించనున్న కార్యకర్తలకు తాయిలాలు అందజేస్తున్నారు. నాయకుని స్థాయిని బట్టి ఆర్థిక ప్రయోజనాలు ఉండగా కీలక కార్యకర్తలకు ఖరీదైన బహుమతులు అందజేస్తున్నారు. మరి కొందరికి డిన్నర్లు ఏర్పాటు చేసి మచ్చిక చేసుకునే ప్రయత్నంలోనాయకులు ప్రస్తుతంఉన్నారు.ఈ ప్రక్రియ దాదాపు అన్ని నియోజకవర్గాల్లో కొన సాగుతోంది. మరో వైపు బూతు స్థాయిలో తమ బలాబలాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తూ బలహీనంగా ఉన్న చోట్ల బలమైన నాయకులు, కార్యకర్తలను తమ వైపు ఆకట్టుకునే ప్రయత్నా లు ముమ్మరం చేశారు. అవసరమైన వారు ఊహించని మొత్తాన్ని అందించేందుకు సైతం ముం దుకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించకపోతే భవిష్యత్తు అగమ్యగో చరంగా ఉంటుందని రెండు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గుర్తించడంతో రానున్న ఎన్నికలలో ఆర్థికంగా వెనుకడుగు వేస్తే అపజయాన్ని స్వాగతించినట్లేనన్న విషయాన్ని వారు అంగీకరిస్తున్నారు. వేలం పాట తరహాలో ఖర్చు విషయంలో ముందుకు వెళ్లడమే తప్ప వెనుక డుగు అన్న మాటే ఉత్పన్నం కాకూడదని పలువురు అభ్యర్థులు వెల్లడిస్తున్నారు. మొత్తం మీద షెడ్యూలు కంటే ముందే ఆర్థిక రాజకీయాలకు తెర లేపడంతో చోటా మోటా నాయకుల చేతులు, జేబులు కరెన్సీ నోట్లతో కళకళలాడుతున్నాయి.

# క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ రాయలసీమకు గర్వకారణం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి క్యాన్సర్ హాస్పిటల్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు రాయలసీమకు ఎంతో గర్వకారణమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. గురువారం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ. 120కోట్ల వ్యయంతో నిర్మించ ని స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను, రూ. 3.46కోట్లతో నిర్మించిన 10బెడెడ్ బర్న్సుయూనిట్‌ను, రూ3.22 కోట్ల వ్యయంతో నిర్మించిన విద్యార్థుల పరీక్ష హాల్‌ను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కర్నూలు నగరంలో స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించుకోవడం జరిగిందని, ఇది రాష్ట్రంలో మొట్టమొదటి పూర్తిస్థాయి క్యాన్సర్ హాస్పిటల్ అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఎటువంటి సమస్యకైనా ఉమ్మడి రాష్ట్రాలలో ప్రైవేట్ క్యాన్సర్ హాస్పిటల్‌లు ఒమేగా లాంటివి ఉన్నాయో, వాటిలో ఏ విధంగా అయితే ట్రీట్‌మెంట్ ఇస్తున్నారో అంతకంటే మెరుగై న పరికరాలతోపాటు అన్ని రకాల స్పెషలిస్టు వైద్యులతోపాటు సామాన్యులు ట్రీట్‌మెంట్ పొందడానికి అవకాశం ఉందన్నారు. ఈ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ లోని పరికరాల్లో ఒక లినియర్ ఎక్స్‌లెటర్ మాత్రమే రూఏ. 54కోట్లతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ పరికరం పెద్దపెద్ద ఆసుపత్రుల్లో కూడా ఉండదన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో 250మంది వైద్యులు, సిబ్బంది పని చేస్తున్నారని ఇందులో అన్ని రకలలా సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారన్నారు. క్యానర్స్ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి రూ. 120కోట్లు ఖర్చు అయితే అందులో కేవలం పరికరాల కోసం రూ. 84కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ ఇన్‌స్టిట్యూట్ రాయలసీమ ప్రాంతానికి, ముఖ్యంగా కర్నూలు నగరానికి ఎంతో గర్వకారణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి వైద్యం పట్ల ఎంత ఆలోచన, చిత్తశుద్ధి ఉందనే విషయాన్ని దీన్ని బట్టి తెలుసుకోవచ్చన్నారు. నాడు-నేడు కింద పీహెచ్‌సీలు, హెల్త్‌సెంటర్లు, హాస్పిటళ్లు, మెడికల్ కళాశాలల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీ మధుసూదన్, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, ఆసుపత్రి సూపరింటెంటెండ్ డాక్టర్ వెంకటరంగారెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్లు వెంకటేశ్వరరావు, హేమనళిని, వెంకటరమణ, కేఎంపీ ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి, డాక్టర్లు సాయిసుధీర్, ప్రకాష్, ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ రమేష్‌రెడ్డి, ఈఈ శివకుమార్ పాల్గొన్నారు.



క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

# శ్రీశైల మల్లన్న సేవలో జగద్గురు పీఠాధిపతి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగాశ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామివారు గురువారం సేవించుకున్నారు.ముందుగా స్వామివారిని భక్తులు పల్లకిలో ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతి వారికి సంప్రదాయాన్ని అనుసరించి రాజగోపురం వద్ద కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అర్చకులు,వేదపండితలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తరువాత పీఠాధిపతి వారు శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో పీఠాధిపతివారికి దేవస్థానం తరుపున వస్త్ర సమర్పణ జరిపించబడింది.తదుపరి పీఠాధిపతివారు ఆశీర్వచనాలు అందజేశారు.

# రావణ సూర్యప్రభ వాహనాలపై విహరించిన స్వామివార్లు

(మొదటిపేజి తరువాయి..)



మహానంది పుణ్యక్షేత్రంలో సూర్యప్రభ వాహన సేవ

నిర్వహించారు. అనంతరం స్వామివార్ల పల్లకి ఆలయ మాడా వీధులలో భక్తుల ఓంకార నామ స్మరణల మధ్య విశేషంగా నిర్వహించారు.



ముత్యాల తలంబ్రాలను చూపుతున్న అధికారులు

**స్వామివారికి ముత్యాలు బహుకరణ :** మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి కిలో ముత్యాలను అందజేశారు. హైదరాబాదుకు చెందిన దేశగౌని శ్రీనివాస గౌడ్ దంపతులు కేజి స్వచ్ఛమైన ముత్యాలను తలంబ్రాలుగా ఉపయోగించేందుకు భక్తితో సమర్పించారు.ఏఈఓ మధు పాల్గొన్నారు.

# మహా వేడుక..నేడే మహా శివరాత్రి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నల్లమల కొండల్లో పంచాక్షరి ప్రణవనాదం మారుమోగుతుండగా..శ్రీశైల దారుల్లో శంభో శంకర్..హరోం హర. ఓం.నమశివాయ.. నినాదాలు హోరెత్తుతుండగా,జయ జయ శ్రీశైల లింగ చక్రవర్తి నమో నమః అంటూ భక్త కోటి కీర్తిస్తుండగా.. శ్రీగిరి క్షేత్రం పరవశించి పోతుంది ఇల కైలాసమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక భరితంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల భాగంగా ఏడవ రోజు గురువారం భ్రమరాంబ సమేతదైన మల్లికార్జున స్వామి గజవాహనంపై విహరించారు. ముందుగా ఉభయ దేవాలయ ప్రాంగణంలోని అలంకార మండపంలో ఉత్సవమూర్తులను గజవాహనంపై ఆశీనులను చేశారు. ఉభయ దేవాలయల ప్రధానార్చకులు, వేదపండితులు వేద మంత్రాల నడుమ ప్రత్యేక అర్చన, హారతి పూజలు నిర్వహించారు.అనంతరం గజవాహనాధీశులైన స్వామి,అమ్మవార్లను ఆలయ ప్రదక్షిణ చేయించారు. కృష్ణదేవరాయ గోపురం మీదుగా క్షేత్ర ప్రధాన తీసుకువచ్చి గ్రామోత్సవానికి సిద్ధం చేశారు.శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి,దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి దంపతులు,ఈవో డి.పెద్దిరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవాన్ని ప్రారంబించారు.గంగాధర మండపం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం నంది మండపం బయలు వీరభద్ర స్వామి ఆలయం వరకు సాగింది.గజ వాహనంపై దర్శనం ఇచ్చిన స్వామి అమ్మవార్లను భక్తులు కన్నులార వీక్షించి కర్పూరం నీరాజనాలు సమర్పించారు. గ్రామోత్సవం ముందు నాదస్వరం, కోలాటం, చెక్కభజన,రాజభటుల వేషాలు, కేరళ చండీమేళం,కొమ్ముకొయ్య నృత్యం,ముంబాయ్ థోల్ థాషా, మహిళా వీరగాసి కన్నడ జానపద కళా ప్రదర్శన, పురుషులు వీరగాసి కన్నడ కళా ప్రదర్శన,కాళికా నృత్యం, జాంజ్పథక్,జానపద పగటి వేషాలు,గొరవనృత్యం, బుట్ట బొమ్మలు,తప్పెటచిందు, బీరప్పడోలు,నందికోలసేవ, ఢమరుకం,చిడతలు,శంఖం, పిల్లనగ్రోవి,డోలు విన్యాసం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో భక్తులను ఆకట్టుకున్నాయి.

**కృష్ణమ్మకు హారతులు..మల్లన్నకు మొక్కులు :** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు లక్షలాదిగా శ్రీశైలం చేరుకున్నారు.వేకువజామునే పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి కృష్ణమ్మకు త్యేక పూజాహారతులు ఇచ్చారు. అనంతరం మల్లన్న దర్శనానికి ఆలయ క్యూలైన్లలో బారులుదీరారు.జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ రెడ్డి,ఎస్పీ రఘువీర్ రెడ్డి, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి, సభ్యులు పర్యవేక్షణలో వారి సలహాలు,సూచనల మేరకు శ్రీశైల దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.





**శ్రీశైలంలో నేడు.. :** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఎనిమిదవ రోజు శుక్రవారం రాత్రి 10 గంటలకు పాగాలంకరణ సేవ, లింగోద్భవ సమయాన మల్లికార్జునుడికి మహాన్యా సపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేపడుతారు. 12 గంటలకు స్వామి,అమ్మవార్లకు కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ముందుగా రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగ ణంలో నందివాహనసేవ,ఎదుర్కోలు నిర్వహిస్తారు.









# మహిళలు ఉన్నత భావాలతో ముందుకు సాగాలి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** మహిళలు ఉన్నత భావాలతో ముందుకు సాగిపోవాలని ఏపీ హైకోర్టు న్యాయవాది హృదయక్రిష్ణ పేర్కొన్నారు. గురువారం శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన హృదయక్రిష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పాత్ర వారి ప్రవర్తన అలాగే ఉన్నతమైన భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా నడుచుకోవాలన్నారు. ఈసందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

**భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా శిల్పా సహకార్ చైర్‌పర్సన్ శిల్పా నాగినిరెడ్డి, భారతి విద్యాసంస్థల చైర్మన్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈసందర్భంగా


క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన దృశ్యం

ఆమె మాట్లాడుతూ మనం పిల్లలకు ఏదైనా ఆస్తి ఇవ్వగలము అంటే అది ఒక చదువు మాత్రమేనని తెలిపారు. చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక ఇంటికి దీపం నింపాలంటే ఒక చదువుకున్న విద్యార్థి వల్లే అవుతుందన్నారు. ప్రిన్సిపల్ అనిత మాట్లాడుతూ తమ పపిల్లల భవిష్యత్తు గురించి భయపడాల్సిన అవసరం లేదని మీ పిల్లలను మంచి స్థాయిలో ఉంచడానికి కృషి చేస్తామన్నారు.

# ఈ ఐదేళ్లలో ఎంత నష్టపోయామో ప్రజలు ఆలోచించాలి

**– టీడీపీ అభ్యర్థి టీజీ భరత్**


టీడీపీలో చేరిన యువకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు ప్రజలందరూ ఈ ఐదేళ్ల పాలనలో ఎంత నష్టపోయారో ఆలోచించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఎన్ఆర్.పేటలో వైసీపీకి చెందిన ఉదయ్, చంద్రకాంత్, అన్సర్, రాజ్యలక్ష్మిలు టీడీపీ యువనాయకుడు కౌశిక్ ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీజీ భతర్ మాట్లాడుతు యువకులు టీడీపీ వైపు మొగ్గుచూపడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ గెలిస్తే యువకుల భవిష్యత్తు బాగుంటుందన్నారు. తమ ప్రభుత్వంగా రాగానే వాలంటీర్లకు మంచి భవిష్యత్తు, గుర్తింపు ఉండేలా చంద్రబాబునాయుడు కృషి చేస్తారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఇమ్రాన్, లక్ష్మణ్, జనార్ధన్, అనిల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి నవీన్, దాశెట్టి శ్రీనివాసులు, జనసేన ఇన్‌చార్జి అర్షద్, టీడీపీ నేతలు సోమిశెట్టి హరి, శ్రీకాంత్, అన్వర్, వినోద్, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి అభివృద్ధే వైసీపీ ధ్యేయం


మాట్లాడుతున్న కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలన్న వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ అన్నారు. గురువారం సి.బెళగల్ మండల కేంద్రంలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగిందన్నారు. పేద ప్రజలకు అనేక లబ్ధి చేకూరే పథకాలు ప్రతి ఇంటి గడపకు చేర్చిన ఘనత వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో ఆదిమూలపు సతీష్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండురంగన్న, ఎంపీపీ మునెప్ప, కర్నూలు జడ్పీటీసీ ప్రసన్నకుమార్, బ్రాహ్మణదొడ్డి సర్పంచ్ దస్తగిరి, మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ హరోన్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎస్ఎం.బాష, టీజీ వెంకటేష్, మద్దిలేటి, గోపాల్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అశోకా సాచి
# అవార్డుల ప్రధానోత్సవం



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని దూపాడు గ్రామంలో ఉన్న అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అశోకా సాచి అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా మాంటిస్సోరి విద్యార్థుల కరస్పాండెంట్ గాయనిరాజశేఖర్, డాక్టర్ పి.సుజాత, జేఎన్‌టీయూఏ అబ్రాజావేద్ హాజరయ్యారు. అశోకా కళాశాల చైర్మన్ అశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సాచీ అవార్డులతో మహిలను గౌరవించడంగా తాము గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల సీఈవో హరీష్‌క్రిష్ణ, ప్రిన్సిపాల్ నవీన్, కళాశాల టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్, స్టూడెంట్లు పాల్గొన్నారు.

# రసాయన విపత్తుల నివారణపై ప్రభుత్వం దృష్టి

**– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్నలక్ష్మి**

**– టీజీవీ రాయలసీమ ఆల్కలీస్ ఫ్యాక్టరీలో మాక్ ఎక్సర్‌సైజ్**

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** సహజ, మానవ నిర్మిత విపత్తులతోపాటు కెమికల్ డిజాస్టర్స్ నివారణపై విపత్తుల సంస్థ దృష్టి సారించిందని ఇందుకోసూం ముందస్తు అవగాహన కార్యక్రమాలు, జాగ్రత్త చర్యలతోపాటు ప్రణాళికలు రూపొందించడం వలన రసాయనిక ప్రమాదాల స్థాయిని తగ్గించుకోవచ్చని కర్నూలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగప్రసన్నలక్ష్మి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ.నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలోని టీజీవీ రాయలసీమ ఆల్కలీస్, అలైడ్ కెమికల్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో కెమికల్ ఎమర్జెన్సీ మాక్ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు, ఆరోగ్య, రవాణాశాఖ, ఎస్‌డీఆర్ఎఫ్, ఏపీఎస్‌పీఆర్ఎఫ్, కాలుష్య నియంత్రన మండలి విభాగాలపపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌లో రసాయన ప్రమాదం జరిగితే ఎలా ప్రతిస్పందించి చర్యలు తీసుకుంటారో ప్రత్యక్ష్యంగా చూపించారు. ఫైర్ సిబ్బంది వచ్చి


మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం

ఫ్యాక్టరీలోని ప్రమాదంలో ఉన్న సిబ్బందిని ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు రక్షించడం, స్థానిక ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం, ప్రభుత్వ సర్వజన ఆపపుత్రిలో క్షతగాత్రులకు వైద్యసేవలు అందించడం వంటి ప్రక్రియలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్‌జయసింహ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎం అనుపమ, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీధర్, పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్, విద్యుత్ శాఖ ఈఈ రమేష్, డీఎంహెచ్‌వో రామగిడ్డయ్య, కర్నూలు తహసీల్దార్ రామాంజనేయులు పాల్గొన్నారు.

# క్రైం స్పాట్

## భారీగా కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం

### కారు సీజ్ చేసిన అధికారులు


కర్ణాటక అక్రమ మద్యంతో సెబ్ అధికారులు

**హాలహర్వి, మేజర్ న్యూస్:** హాలహర్వి మండలంలోని నిట్రవట్టి వెళ్లే దారిలో స్విఫ్ట్ కారులో తరలిస్తున్న 30 బాక్సుల కర్ణాటక అక్రమ మద్యాన్ని సెబ్ సూపరిండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు సిఐ.సోమశేఖర్ తన సిబ్బందితో కలిసి దాడులు చేయగా మద్యం తరలిస్తున్న వ్యక్తి కారు విడిచి పరారు అయ్యారు.దాడులలో 2880 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని దీని విలువ1,81,440 గా ఉన్నట్లు కేసుకు సంభందించి ఇద్దరు కర్నాటక వ్యక్తులను నిందితులుగా గుర్తించినట్లు వారు తెలిపారు. దాడులలో పాల్పడిన కానిస్టేబుల్ విజయుడు,ఇంటిలిజెన్స్ విజయ్ లను అసిస్టెంట్ సూపరిండెంట్ వినోద్ కుమార్ అభినందించారు.

## అక్రమ కర్ణాటక మద్యానికి అడ్డుకట్ట వేస్తాం : డిఎస్పీ

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కర్ణాటక ప్రాంతాల నుండి ఆంధ్రాకు తరలించే ఆక్రమ మద్యానికి ఆడ్డుకట్టు వేస్తామని పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నారు.హొళగుంద మండలం కర్ణాటక ప్రాంతానికి సరిహద్దులో ఏర్పాటు చేసిన మార్లమడికి చెక్‌పోస్టును బుధవారం రాత్రి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కర్ణాటక ప్రాంతాల నుండి ఆంధ్రాకు వస్తున్న వాహనాలను ఆపి తనిఖీ చేశారు.కర్ణాటక మద్యాన్ని అరికట్టేందుకు తగు చర్యలు చేపడుతామన్నారు.మద్యం తరలిపోకుండా నిఘా ఉంచాలని వాహనాలను తనిఖీ చెయాలని చెక్‌పోస్టు సిబ్బందికి డిఎస్పీ తెలియజేశారు.ఆయన వెంట సిఐ వెంకటెశ్వర్లు,ఎస్ఐ పెద్దయ్యానాయుడు,పోలీసులు పాల్గొన్నారు.

## ఎస్.జి.టిల ప్రమోషన్‌కు నేడు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో సెకండరీ ఏడు ఉపాధ్యాయులుగా పని చేస్తూ స్కూల్ అసిస్టెంట్( స్పెషల్ ఎడ్యుకేషన్ ) పోస్టుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులకు నేడు డీఈవో కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెరిఫికేషన్ అనంతరం మధ్యాహ్నం పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. పదోన్నతులు సంబంధించిన తుది జాబితా జిల్లా విద్యాశాఖ అధికారి వెబ్సైటు www.deokrnl13.blogspot.com నందు పొందు దుపరచడమైందన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధించిన వారు సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

## టీడీపీతోనే అభివృద్ధి


ప్రజలతో మాట్లాడుతున్న గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ పరిధిలోని 19వవార్డులో బాబు ష్యూరిటీ –భవిష్యత్తు గ్యారంటీ, బాబుసూపర్ 6 డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు జరిగిన మేలు శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ఫిరోజ్, పల్లె రఘునాథ్‌రెడ్డి, వంగల జనార్ధన్‌రెడ్డి, నరేంద్రనాథ్‌రెడ్డి, సీమప్రసాద్‌రెడ్డి, విజయ్‌యాదవ్, జగదీష్ పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ


ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని 39, 40వ వార్డులకు సంబంధించి ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధు లుగా కుడా చైర్మన్ కోట్ల హర్ష వర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో 40వవార్డు కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి, 39వవార్డు కార్పొరేటర్ సాంబశివరావు, జేఏసీ కన్వీనర్ జగన్‌రావు, జిల్లా యూత్ వింగ్ కార్యదర్శి గిరిప్రసాద్, రాము పాల్గొన్నారు.

## న్యాయ సేవా సదన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ భవన్‌లో గురువారం మహిళా దినోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం, మహిళల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళలు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకటనాగశ్రీనివాసరావు, శాశ్వత లోక్‌అదాలత్ ప్రజా ప్రయోజనాల సేవల సంస్థ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

### ధైర్యంగా ఉండండి..

## చంద్రబాబు అండగా ఉంటాడు : నారా భువనేశ్వరి

**ఆలూరు, ఆస్పరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భార్య నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్రలో భాగంగా ఆస్పరి మండలం హాలిగేర గ్రామంలో చంద్రబాబు నాయుడిని వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసినందుకు మనోవ్యధతో బోయ ఉరుకుంద గత ఏడాది సెప్టెంబర్26న గుండె ఆగి చనిపోయారు. దీంతో తన భర్త చంద్రబాబు అరెస్టు సమయంలో ఆగిపోయిన గుండెలను ఓదార్చడానికి భువనేశ్వరి వారి కుటుంబాలను ఆదుకోవాలనే తలంపుతో ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ తో కలిసి వారి కుటుంబ సభ్యులు భార్య శేషమ్మ, ఇద్దరు కుమారులు, కుతురులను పరామర్శించి 3లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా తెలుగుదేశం ఉంటుందని చంద్రబాబు పై కక్షతో అరెస్టు చేశారని దేశం నలుమూలల నుండి ప్రజలు బాబుకు మద్దతు పలికారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బిటి.నాయుడు, ఇంచార్జ్ లు కె.ఈ. శ్యామ్‌బాబు, మీనాక్షినాయుడు, వైకుంఠం జ్యోతి, గుడిసి కృష్ణమ్మ, తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పిటిసి మీనాక్షినాయుడు, మనేకుర్తి రాజశేఖర్, మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, మండల కన్వీనర్ పరమారెడ్డి, ఎంపిటిసిలు రహంతుల్లా, నరసన్న, తిమ్మన్న, బిల్లేకల్ వెంకటేష్, సిద్దు, బండిగింజల రంగన్న, చిన్నహ్యట శేషగిరి, విష్ణు, అశోక్ యాదవ్, యంకన్న, మాణిక్య, రంగన్న, భాస్కర్, నరసప్ప, వంశీ, సతీష్, రాఘవేంద్రలు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న భువనేశ్వరి



బాధిత మహిళ శేషమ్మకు చెక్‌ను అందిస్తున్న నారాభువనేశ్వరి

## వేదావతి ప్రాజెక్టును 8 టీఎంసీలుగా చేయాలి

**ఆలూరు, హాలహర్వి, మేజర్‌న్యూస్:** హాలహర్వి మండలం గూళ్యం వద్ద ఏపీలోకి ప్రవేశిస్తున్న వేదావతి నది నుండి వృధాగా పోతున్న వరద నీటిని ఒడిసి పట్టేందుకు గతంలో టీడీపీ ప్రభుత్వం 1900 కోట్లతో 8టీఎంసి ల సామర్థ్యంతో నిర్మించడానికి రూపకల్పన చేయగా వైసీపీ ప్రభుత్వం 3 టీఎంసి లుగా చేసిందని కానీ ఐదేళ్లలో పనులు పూర్తి చేయలేదని టీడీపీ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున ఆధ్వర్యంలో యువకులు వేదావతి సాధన చైతన్య సమితి ద్వారా అర్జున్,సురేంద్ర మరి కొందరు గూళ్యం నుండి పాదయాత్ర చేపట్టారు. అనంతరం ఆలూరు తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ కు వినతిపత్రం అందచేశారు. అలాగే అంబేద్కర్ సర్కిల్ నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కేవలం 16 కోట్లు ఖర్చు పెట్టిందని వేదావతి, నగరడోన రిజర్వాయర్ లను పూర్తి చేస్తామన్న జగన్ ఇంతవరకు ప్రాజెక్టు లపై దృష్టి సారించ లేదన్నారు. ఇప్పటికైనా వేదావతి ప్రాజెక్టును పూర్తి చేస్తే కర్నూల్ జిల్లా పశ్చిమ ప్రాంతం సస్య శ్యామలం అవుతుందన్నారు. కార్యక్రమంలో వేదావతి సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున

## ఎన్నికలకు మా బూత్ సిద్ధం

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు మేము సిద్ధంగా ఉన్నామని వైసీపీ యువ నాయకులు బుసినే చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆలూరు మండలంలోని మూసాను పల్లె గ్రామంలో ఇంటింటా తిరుగుతూ బూత్ వైడ్ గా జగనన్న సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైసిపి పార్టీలో పదవులు అనుభవించి పార్టీలు మారుతున్నారని అన్నారు.ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షిని ఎమ్మెల్యే గా గెలిపించాలని అన్నారు.మండలంలో బూత్ వైజ్ గా ప్రచారం ఇంటింట నిర్వహించామని నవరత్నాలతో పాటు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించామని అన్నారు.కార్యక్రమంలో వాల్మికి రామాంజనేయులు, ఎంపిపి వీరేష్,సోమశేఖర్,అరికెర వీరేష్ వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు చంద్రశేఖర్

## షర్మిలను కలిసిన నాగరాజుయాదవ్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ ను కలిసి ఆలూరు అసెంబ్లీ టికెట్ తనకు కేటాయించాలని కోరినట్లు కాంగ్రేస్ పార్టీ నాయకులు నాగరాజు యాదవ్ తెలిపారు.గురువారం కాంగ్రేస్ పార్టీ కార్యకర్తల,నాయకుల సమావేశం అనంతరం కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బాబు రావుతో కలిసి పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. చాలా ఏళ్లుగా కాంగ్రేస్ పార్టీకి సేవలు చేశామని తమను గుర్తించి ఆలూరు టికెట్ కేటాయించాలని వారు పిసిసి అధ్యక్షురాలు షర్మిళను కోరారు.



### బలిజ సంఘం జిల్లా అధ్యక్షులుగా

## టి.ఈశ్వర్‌కుమార్ నియామకం



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** బలిజ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులుగా తుమ్మల సెటి .ఈశ్వర్ కుమార్ రాయల్ ను నియమించినట్లు కాపు, బలిజ, మున్నూరు కాపు, ఒంటరి, తూర్పు కాపు కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ గురువారం ఒక ప్రకటన పేర్కొన్నారు. బుధవారం తిరుపతిలోజరిగిన కాపు, బలిజ, మున్నూరు కాపు, ఒంటరి కులాల రాష్ట్ర స్థాయి సమావేశంలో అన్ని జిల్లాల నూతన అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా ఆర్కాట్ రామకృష్ణ మాట్లాడుతూ బలిజలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు అండగా నిలవాలని సూచించారు. బలిజలంతా సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఎదగాలని తెలిపారు.

## టీడీపీ బీసీ డిక్లరేషన్‌పై హర్షం

### బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాలకవీటి విజయకుమార్



**కర్నూల్‌రూరల్, మేజర్‌న్యూస్ :** తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బిసిలకు డిక్లరేషన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాలకవీటి విజయకుమార్ అన్నారు. గురువారం ఆయన టీడీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బిసిల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ బాబు కర్నూల్ జిల్లా బీసీ ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. బీసీ లను రాజకియంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగపరంగా అన్ని రంగాలలో రానిచ్చే విదంగా జయహో బీసీ సభలో బీసీ డిక్లరేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. బీసీ ల్లో 154 కులాలు ఉన్నాయని, వీరిని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యేలు చేసి మిగిలిన కులాలను ఎమ్మెల్సీలు గా,కార్పొరేషన్ చైర్మన్లు గా,చట్ట సభలకు వచ్చే విదంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేస్తామని హామీ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. బీసీ లకు అంత్యంత ప్రాధాన్యత ఇస్తూ 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేస్తూ..3 వేల నుంచి 4 వేల రూ. పెంచుతామని హామీ ఇచ్చారని, దీంతో బిసి లంతా రుణపడి ఉంటామన్నారు. అంతేకాక సమాజంలో గౌరవము, రక్షణ కల్పించేవిదంగా ప్రత్యేక పదునైన రక్షణ చట్టం తెచ్చి, సామజిక న్యాయ పరిశీలన కమిటీ వేసి బీసీ ల హక్కులను కాపాడుతామన్నారు. ఈ ప్రభుత్వంలో 24 % రిజర్వేషన్ను తగ్గించి 16800 మందిని బీసీ లకు అన్యాయం చేశారని, తిరిగి టీడీపీ ద్వారా 34% స్థానిక సంస్థల్లో నాయకత్వం పెంచేవిదంగా పునరుద్దరణ చేస్తామని చెప్పారన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఏడాదికి 30 వేల కోట్లు చొప్పున అయిదు సంవత్సరాలకు 1.5 లక్షల కోట్లు బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్ట పరమైన నిధులు తీసుకుంటా మన్నారు. జనాభా దమాషా ప్రకారం బీసీ ల ఆర్థికాభివృద్ధి స్వయం ఉపాధి కోసం బీసీ కులాల కార్పొరేషన్ల ద్వారా 10 వేలకోట్లు ఖర్చు చేస్తామన్నారు. చట్టబద్ధంగా కులగణన, చంద్రన్న భీమా 10లక్షలు, పెళ్లి కానుకలు లక్ష పెంచుతామన్నారు. శాశ్వత కులధ్రువీకరుణ పత్రం అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పందిళ్ళపల్లి మాజీ సర్పంచ్ సగవాల మునుస్వామి, తెలుగుదేశం పార్టీ రజక సంఘం జిల్లా నాయకుడు భద్రపల్ల హరి పాల్గొన్నారు.

### సల్కాపురం సచివాలయం.. రైతు భరోసా

## వైయస్సార్ హెల్త్ క్లినిక్, సీసీ రోడ్లు ప్రారంభం

### ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇంటి వద్దకే అన్ని రకాల సేవలందిస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు మండలం మండలంలోని సల్కాపురం గ్రామంలో 84 లక్షల చేపట్టిన అభివృద్ధి పనులు వైయస్సార్ రైతు భరోసా సచివాలయం వైయస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సల్కాపురం గ్రామానికి 25 దాకా ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. మేము అధికారంలోకి వచ్చాక గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం జరిగిందని వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 90 శాతం పైగా నెరవేర్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని ఎన్నికల సమీపిస్తున్న వేళ టిడిపి నాయకులు అసత్యపు ఆరోపణలతో అమలు చేయలేని వాగ్దానాలతో కొత్త నాటకానికి తెర లేపారని ప్రజల వీటన్నింటినీ గమనించి మీకు మంచి చేసిన వైసిపి ప్రభుత్వం వైపు ఉండి టిడిపి నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని గ్రామాలలోనే రైతులకు అన్ని రకాల సేవలు అందుతున్నాయని వీటన్నిటిని జీర్ణించుకోలేని కొంతమంది ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయ శారద, సల్కాపురం సర్పంచ్ బోయ మద్దిలేటి, 26వ వార్డు కార్పొరేటర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, కల్లూర్ సింగిల్ విండో ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డి, వైసిపి నాయకులు ఉలిందకొండ రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, కొంగనపాడు కేశవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బోయ చిన్న మద్దిలేటి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు ప్రత్యేక అలంకరణలతో ముస్తాబ య్యాయి. ప్రతి శివాలయం విద్యుత్ కాంతులతో దేదీప్యంగా వెలుగు తున్నాయి. పట్టణంలోని శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శివలింగాన్ని ప్రత్యేకమైన అలంకరణతో ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ చెన్నయ్యదాసు మటంలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా చేయడానికి ప్రభను అలంకరించారు. నేడు తెల్లవారుజామున మహొత్సవాన్ని తిలకించడానికి శ్రీ చెన్నయ్యదాసు శిష్యులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. వర్కూరులోని సిద్ద లింగేశ్వర స్వామి దేవాలయంలో శివ స్వాములు భక్తిశ్రద్ధలతో కూడుకున్న పూజలు నిర్వహించారు. గురు స్వామి శెట్టి మహేశ్వరయ్య ఆధ్వర్యంలో శుభరాత్రి ఉత్సవాలను ఘనంగా జరపడానికి శివాలయం ముస్తాబు చేశారు. శివలింగానికి ప్రత్యేకమైన అలంకరణ చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి, అనంతరం స్వామివారికి అమ్మవారికి కల్యాణోత్సవం జరుగుతుందని తెలిపారు.



# నిజం గెలవాలి..కార్యక్రమంలో నారా భువనేశ్వరీ




**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** నిజం గెలవాలి కార్యక్రమంలో తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.మాజీ యుఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు వార్తను విని భరించలేక మండల పరిధిలోని ఎస్.హెచ్ ఎర్రగుడి గ్రామానికి చెందిన పింజరి సుభాన్ గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని ఆమె అన్నారు.మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆమె పేర్కొన్నారు.ఆ కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆమె అందజేశారు.మృతుని భార్య జమీలా ఇరువురు కుమారులు ఖలీల్,అజిత్, ఒక కుమార్తై అస్మా కంటి చూపు సమస్య ఉందని ఆ చూపు మెరుగు కోసం తాము డాక్టర్లతో పరీక్షలు చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ టీడీపీ ఇంచార్జీ కె.యి శాంబాబు, నాయకులు ఆలంకొండ నబి సాహెబ్,మగ్రి శ్రీరాములు,బోయబొంతిరాళ్ళ రఫి,మాధాపురం గురుస్వామి,స్థానిక నాయకులు సి.సుంకన్న ,జె.సుదర్శనం,వై.సురేంద్రనాథ్‌రెడ్డి,ఇంకా పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# సుంకేసుల గ్రామంలో వైసీపీకి భారీ షాక్..

**టీడీపీలో చేరిన 115 వైసీపీ కుటుంబాలు..!**



**పార్టీలో చేరే కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బీసీ**

**బనగానపల్లె మేజర్ న్యూస్ :** గడిచిన ఐదుఏళ్ళల్లోఆంధ్ర రాష్ట్రాన్ని, బనగానపల్లె నియోజకవర్గాన్ని అధ: పాతాళానికి తొక్కడమే కాకుండా.. ఎటువంటి అభివృద్ధి లేకుండా రాష్టాన్ని దోచుకుంటున్న జగన్ రెడ్డి, కాటసాని రామిరెడ్డిల తీరుతో సొంత పార్టీ నేతలే తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు.ఈ నేపథ్యంలో తమ పార్టీలొ ఇమడలేక రాష్ట్రాన్ని, బనగానపల్లె నియోకవర్గాన్ని అభివృద్ధి పరచాలంటే చంద్రబాబు, బీసీ జనార్దన్ రెడ్డి గారితోనే సాధ్యమని పెద్ద ఎత్తున వైసీపీని వీడి, టీడీపీలో చేరుతున్నారు. తాజాగా బనగానపల్లె లోని తెలుగుదేశం కార్యాలయంలో అవుకు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన కైపా వెంకటరామిరెడ్డి, కైపా చంద్రశేఖర్ రెడ్డి, మంచాల వీర ప్రతాప్ రెడ్డి, సదుకొట్టం శ్రీనివాసుల రెడ్డి, ఏములపాటి శివ రెడ్డి, మంచాల భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరాముల దేవదానం, కిస్టిపాడు వలి, బత్తుల మహేష్, అర్జనపురం సుబ్రహ్మణ్యం, మద్దనపు రమణ, కోమితి గంగన్న, చాకలి పుల్లయ్య తదితర వైసీపీకి చెందిన 115 కుటుంబాలు బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్థన్ రెడ్డి స్వయంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వైసీపీ నేతలు మాట్లాడుతూ.. బనగానపల్లె నియోజకవర్గాన్ని మరియు సుంకేసుల గ్రామాన్ని అభివృద్ధి ఒక్క బీసీ జనార్దన్ రెడ్డి తోనే సాధ్యమని వైసీపీ ని వీడి టీడీపీలా చేరుతున్నామని తెలిపారు. అనంతరం టీడీపీలో చేరిన నేతలనుద్దేశిస్తూ బీసీ జనార్ధన్ రెడ్డి ప్రసంగిస్తూ..పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, సుంకేసుల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే 5 ఏళ్లలో రాష్టం భవిష్యత్తు కోసం, బనగానపల్లె ప్రజల అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా ఈ 50 రోజులు పని చేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని, బనగానపల్లె గడ్డపై టీడీపీ జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంగాటి శ్రీదేవమ్మ గెలుపు ఖాయం

**పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువ నాయకులు కంగాటి రామ్మోహన్‌రెడ్డి**



**కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు, కార్యకర్తలు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** త్వరలో జగరబోయే సార్వత్రిక ఎన్నికలలో వైయస్.జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా, కంగాటి శ్రీదేవమ్మ పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండవ సారి గెలపు ఖాయమని పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆదేశాల మేరకు మేము సిద్ధం...మాబూత్‌సిద్ధం కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని వైకాపా కార్యాలయం నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి హజరైన కార్యక్రమాన్ని జడ్పిటిసి సుంకన్న, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకట్‌నాయుడుల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కంగాటి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన వైయస్‌ఆర్ ప్రభుత్వం నేటి వరకు ప్రజా సంక్షేమం కొరకే పాటుపడిందని, అదేవిధంగా పత్తికొండ నియోజకవర్గంలో గతప్రభుత్వ హయాంలో కంటే అభివృద్ది పనులు అధికంగా జరిగాయన్నారు. కావున త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో సిఎంగా వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గంలో కంగాటి శ్రీదేవమ్మను గెలిపించుకోవడానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ, మండల ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. సిద్దం కిట్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పంచాయితీలకు చెందిన పోలింగ్‌బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వైకాపా నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, బూత్‌కోర్ కమిటీ సభ్యులు, ఆయా గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు నర్సాపురం కృష్ణారెడ్డి, మదార్‌పురం వెంకటరామిరెడ్డి, కలుగొట్ల రామాంజినేయులు, డీలర్ శీను, బిటి నాయుడు, వెంకటేశ్వరరెడ్డి, సోమన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14 నుండి వైభవంగా ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఈనెల 14న గురువారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఎగువ అహోబిలం శ్రీ జ్వాల నరసింహ స్వామి, దిగువ అహోబిలం శ్రీ ప్రహ్లాద వరద స్వాములు ఇరువురు కలిసి ఉత్సవ పల్లకిలో వేంచేసి తమ కళ్యాణ ఉత్సవాలకు భక్తులను స్వయంగా ఆహ్వానించేందుకు మూడు మండలాల్లో 33 రోజులపాటు 45 గ్రామాల్లో పర్యటించారు. ఎగువ,దిగువ అహోబిలాల్లో 11 రోజులు పాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయి. మూడు రోజులపాటు తెప్పోత్సవాలు జరుగుతాయి.

**ఎగువ అహోబిలంలో :** ఈనెల 14న సెల్వార్ కుత్తూ,15 న అంకురార్పణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రాంభమవుతాయి. 16న ఉదయం ధ్వజారోహణం, రాత్రి సింహవాహన సేవ, 17న ఉదయం హంస వాహనం, రాత్రి సూర్యప్రభ వాహన సేవ, 18న ఉదయం గరుడ విమానం రాత్రి హనుమంత వాహనం, 19న ఉదయం శేష వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 20న ఉదయం ఉత్సవం, రాత్రి శరభ వాహనం, 21న ఉదయం ఉత్సవం, రాత్రి పొన్న చెట్టు వాహనం, 22న ఉదయం ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, సాయంత్రం కల్యాణోత్సవం, 23న ఉదయం ఉత్సవం, రాత్రి అశ్వవాహన సేవ, 24న ఉదయం రథోత్సవం, 25న ఉదయం తీర్థ వారి చక్రస్నానం, సాయంత్రం ద్వాదశరాధనం, పుష్పయాగం, గరుడసేవ, ధ్వజావరోహణంతో ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**దిగువ అహోబిలంలో :** 15న సాయంత్రం సెల్వార్ కూత్తూ. 16న దిగువ అహోబిలంలో అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 17న ఉదయం ధ్వజారోహణం. రాత్రి సింహ వాహన సేవ. 18న ఉదయం హంస వాహనం. రాత్రి సూర్యప్రభవాహనం.19న ఉదయం గరుడ విమానం. రాత్రి హనుమంత వాహనం. 20న ఉదయం శేష వాహనం. రాత్రి చంద్రప్రభ వాహనం. 21న మోహిని అలంకారం. రాత్రి శరభ వాహనం. 22న ఉదయం వేణుగోపాలన్ అలంకారం, రాత్రి పొన్న చెట్టు వాహనం, 23న ఉదయం సాయంత్రం కళ్యాణోత్సవం, 24న ఉదయం కాలింగ నర్తన ఉత్సవం, రాత్రి అస్వ వాహనం,25న రథోత్సవం, 26న ఉదయం తీర్థ వారి చక్రస్నానం, సాయంత్రం ద్వాద శరాధనం, పుష్పయాగం, గరుడసేవ, ధ్వజావరోహణంతో దిగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగుస్తాయి.



**శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీదేవి,భూదేవి అమ్మవార్లు**

**27నుండి29 వరకు తెప్పోత్సవాలు :** బ్రహ్మోత్సవాలు ముగియగానే 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు దిగు అహోబిలంలో మూడు రోజులపాటు తిప్పోత్సవాలు వైభవంగా జరుగుతాయి. ఈ కార్యక్రమాన్ని అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శ్రీ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరగనున్నాయి.

# సాయిప్రసాద్ రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాంటివి

- **ఆదోని మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డినే గెలిపించండి ..మండిగిరి మాజీ సర్పంచ్ శేషిరెడ్డి**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని చరిత్రలో గతంలో ఎన్నడూలేని విధంగా ప్రగతిపథంలో దూసుకుపోతుంది. ఆదోని ప్రాంతంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాంటివి అని వైయస్సార్సీపీ జిల్లా కార్యదర్శి, మండిగిరి మాజీ సర్పంచ్ శేషిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మండిగిరి పరిధిలోని ఎమ్మిగనూరు రోడ్డులో ఉన్న బీవీఆర్ ఎస్టేట్ కాలనీలో స్థానికుల సౌలభ్యం కోసం గురువారం ప్రజల ముంగిట రేషన్ బండిని ఏర్పాటు చేసి ఆయన రేషన్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శేషిరెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సారథ్యంలో ఆదోని ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2019 ఎన్నికల ముందు, అదే విధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఇప్పటికే నెరవేర్చారని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర వాటి సౌకర్యాలను కల్పించారని గుర్తు చేశారు. గత టిడిపి హయాంలో ఆదోని పట్టణాన్ని ఏ నాయకుడు కూడా పట్టించుకోలేదని విమర్శించారు. వైసీపీ పాలనలో ఆదోని పట్టణాన్ని ఎంతో వేగంగా, సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, యువనేత జయమనోజ్ రెడ్డిలకే దక్కిందని స్పష్టం చేశారు. సంక్షేమం,మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డినే మళ్లీ గెలిపించాలని ప్రజలకు శేషిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు పాండురంగా రెడ్డి, వార్డు వాలంటీర్ సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.



**బీవీఆర్ ఎస్టేట్ కాలనీలో రేషన్ పంపిణీ చేస్తున్న శేషిరెడ్డి**

# వచ్చేది చంద్రన్న పాలనే..బీసీల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం

**బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీవీ ప్రచారం**



కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్టం త్వరలో చంద్రన్న పాలన రాబోతుందని,ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపగలే నేత నారా చంద్రబాబు మాత్రమేనని, ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 15వ వార్డులో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ కలీముల్లా, 14వ వార్డులో ఆ వార్డు ఇంచార్జి బందే నావజ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లిసూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకువివరించారు.ఈ సందర్భంగా బీవీమాట్లాడుతూ..టీడీపీ–జనసేనప్రభుత్వంఅధికారంలోకి రావడం ఖాయమని, సూపర్ సిక్స్ పథకాలతో పాటు బీసీ డిక్లరేషన్ వంద శాతం అమలు చేస్తామని తెలిపారు. బీసీ అభ్యున్నతే తెదేపా లక్ష్యమని,50 ఏళ్లకే రూ. 4 వేలు పింఛన్ అందిస్తామని, బీసీలకు రక్షణ చట్టం లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రతి వార్డుల అభివృద్ధి చెందుతాయని, మహిళలకు మహాశక్తి పథకం ద్వారా పలు సంక్షేమ పథకాలు అమలు చేసేలా చంద్రబాబు మేనిఫెస్టో రూపొందించారని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతోపాటు, 3 గ్యాస్ సిలిండర్లను కూడా అందిస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధరలు కూడా కల్పిస్తామన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆర్డీయస్, జీడిపి ద్వారా తాగు నీటి స్కిమ్‌ను తీసుకొస్తే ఆ పనులను ఆపివేశారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీరు ప్రజలకు వివరించండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:**

ప్రభుత్వ పనితీరు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సచివాలయ జేసీఎస్ కన్వీనర్ లోటరీబాష అన్నారు. గురువారం మండల పరిధిలోని శకునాల, బ్రాహ్మణపల్లి గ్రామాల పోలింగ్ బూత్ ప్రెసిడెంట్లు, కమిటీ మెంబర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి, టీడీపీ నాయకులు చెబుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జంగం రాధిక, ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బ్రాహ్మణపల్లె సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, తిప్పాయపల్లె హరినాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు బీరం శివరాం, పుల్లారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# జీవనజ్యోతి మహిళ.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### శ్రీశైల పబ్లిక్ స్కూల్ లో ఘనంగా మహిళా సదస్సు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంది రైతు సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీశైల పబ్లిక్ స్కూల్‌లో మహిళా సదస్సు గురువారం ఘనంగా నిర్వహించారు. సదస్సులో మహిళాభ్యుదయం, దేశ ప్రగతిలో మహిళల పాత్ర, తదితర అంశాలపై చర్చా కార్యక్రమం నిర్వహించారు.. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దేశం సులోచన అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది శ్రీదేవి, ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్తలు డాక్టర్ లక్ష్మీ కళ్యాణి, డాక్టర్ పుల్లి బాయి, కవయిత్రి రత్నలక్ష్మి, భారతమ్మ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు... ఈ సందర్భంగా దేశం సులోచన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. ఉద్యోగ వ్యాపారాల ద్వారా ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల భద్రతకు దిశచట్టం తీసుకురావడం అభినందనీయమన్నారు. న్యాయవాది శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు మన సంస్కృతిని గౌరవిస్తూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మెలిగి జీవితంలో స్థిరపడాలని స్థిరపడాలన్నారు.. సీనియర్ శాస్త్రవేత్తలు డా. లక్ష్మీ కళ్యాణి,డా. పుల్లి బాయ్ మాట్లాడుతూ కుటుంబాల్లో అమ్మాయిలకు తగిన పౌష్టికాహారం అందించాలని, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను సమాజం గమనించాల్సిన అవసరం ఉందన్నారు. జీవనజ్యోతి మహిళ అంటూ మహిళాభ్యుదయం గురించి రత్నలక్ష్మి వినిపించిన కవితలు అందరినీ అలరించాయి.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల ను ప్రస్తావిస్తూ పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి పంపిన సందేశాన్ని నంది రైతు సమాఖ్య ప్రతినిధులు సభలో వినిపించారు. కార్యక్రమంలో భారతి బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి ,నంది రైతు సమాఖ్య ప్రతినిధులు కృష్ణారెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, ఓబుళపతి మధుసూదన్ రెడ్డి ,సుబ్బారెడ్డి, హరినాద్ రెడ్డి, అధ్యాపకులు రఫీ, నబి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీశైలం పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# భీమునికొలను మార్గంలో నిరంతరం నీటిని సరఫరా చేయండి

### -బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి చంద్రశేఖర ఆజాద్



బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై భక్తులతో సంభాషిస్తున్న ప్రత్యేక అధికారి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కైలాస ద్వారం వద్ద భీమునికొలను మెట్ల మార్గంలో నిరంతరం మంచినీటి సరఫరా జరుగుతుండాలని ఇంజనీరింగ్ అధికారులను ప్రత్యేక అధికారి (చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్), దేవదాయశాఖ జాయింట్ కమీషనర్ ఎస్.ఎస్. చంద్రశేఖర ఆజాద్ ఆదేశించారు. గురువారం ఆయన శ్రీశైల దేవస్థానం పరిధిలో పలుచోట్ల పర్యటించి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు.కైలాస ద్వారం,మల్లమ్మ కన్నీరు, కల్యాణకట్ట,పలుచోట్ల గల పార్కింగు ప్రదేశాలు మొదలైన వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా కైలాస ద్వారం వద్ద గల 20వేల లీటర్ల సామర్థ్యపు శాశ్వత మంచినీటిట్యాంకు (ఆర్.సి.సి.ట్యాంకు)నకు అక్కడ ఏర్పాటు చేసిన సింటెక్సు ట్యాంకులకు నిరంతరం మంచినీటిని సరఫరా జరుగుతుండాలన్నారు.భీమునికొలను మెట్ల ప్రారంభ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. క్షేత్ర పరిధిలో పలుచోట్ల అన్నదానం చేస్తున్న స్వచ్ఛందసేవకులకు దేవస్థానం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.కేశ ఖండన సమయములో శుచీ శుభ్రతలను పాటించాలని క్షురకులకు సూచించారు. కేశఖండనానికి వచ్చిన భక్తులు అధికసమయం వేచివుండకుండా ఉండేవిధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.సెంట్రల్ కంట్రోల్ రూములో (కమాండ్ కంట్రోల్ రూమ్) విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం ఆయా ప్రదేశాలను పరిశీలిస్తూ పరిస్థితులను సమీక్షిస్తుండాలన్నారు.అన్ని పార్కింగు ప్రదేశాలలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా జరుగుతుండాలన్నారు.

# ప్రజా సమస్యలు ఎన్నికల నియామవళితో సంబంధం లేకుండా పరిష్కరించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వీరభద్రుడు టీవీజీ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఎన్నికల నియమావళి దృష్ట్యా ప్రజాప్రతినిధుల జోక్యం లేకపోయినా మండలంలో అన్నీ శాఖలకు చెందిన అధికారులు ప్రజలకు ఏలాంటి సమస్యలు తలేత్తకుండా వెంటనే సమస్యలపై స్పందించాలని ఎంపీపీ వీరభద్రుడు అన్నారు. ఆయన గురువారం మండలపరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీఓ సుర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా పరిషత్తు అధికారుల ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తుండటంతో మండలంలో త్రాగు నీటి సమస్య ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల సర్పంచ్లు సంబంధిత పంచాయితీ కార్యదర్శులు ఆర్డబ్లుఎస్ ఏఈ జగ్గయ్యతో కలిసి త్రాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. హార్టికల్చర్ అధికారి నరేష్కుమార్రెడ్డి మాట్లాడుతూ ఆళ్ళగడ్డ నియోజకవర్గం పరిధిలోని శిరివెళ్ళ, చాగలమర్రి పరిసర ప్రాంతాలలోని భూములు ఆయిల్ పాం పంటలకు ఆనుకులంగా ఉన్నాయని, పంట సాగుకు కొంతమంది రైతులుముందుకోస్తున్నారన్నారు. ఎం రంగనేతాజీ మాట్లాడుతూ మండలాన్ని ప్రభుత్వం త్వరలోనే కరువు మండలంగా ప్రకటిస్తుందని, ఈ క్రాప్ నయోదు చేయించుకోని రైతులు ప్రభుత్వం ప్రకటించే రాయితీలకు అర్హులు కారన్నారు. ఉపాది హామి ఏపీవోనిర్మలా మాట్లాడుతూ తమ పంట పోలాలలో ఫారం పాండ్స్ ఏర్పాటు చేసుకుంటే వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్న సమయంలో పంటలు ఎండి పోకుండా కాపాడుకోవచ్చున్నారు. ఫారంపాండు ఏర్పాటు రూ.1.50 లక్షలు ఖర్చు అవుతుందన వాటిలో ప్రభుత్వం రూ.75 వేలు సబ్సిడి మంజూరు చేస్తుందన్నారు.పశువైద్యాధికారి సాయిబాబా మాట్లాడుతూ పశు భీమా పథకం ద్వారా పశువుల ఇన్సురెన్సు చేయించుకోవాలని సూచించారు. అలాగే పాడి రైతులురూ.1000చెల్లించి లైసెన్సుపోంది, మిల్క్ వెరిఫికేషన్కు రూ.500 చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముల్లా, రఫీ, ఎంపీటీసిలు వరి కోటి వెంకట రాముడు, నరసింహాడు, లక్ష్మీరెడ్డి, ఎద్దుల రాజేశ్వరి, వెంకటలక్ష్మి సర్పంచ్లు,బంగారుషరీఫ్ ,ప్రతాప్రెడ్డి, గోవిందయ్య, నెట్లమహేశ్వరి, గౌట్లూరు వెంకటసుబ్బారెడ్డి మండల అధికారులు పాల్గోన్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలన

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని వాసవీ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటరు పరీక్షలను సిట్టింగే స్క్వాడ్ అధికారి మురళీ మోహన్ రెడ్డి గురువారం పరిశీలించారు. స్థానిక కళాశాలలో ద్వితీయ సంవత్సరం బాటనీ, గణితం, వొకేషన్ పరీక్షలకు 333 మంది హాజరు కావాల్సి ఉండగా 59మంది విద్యార్థులు గౌర్హాజరయ్యారు. 274మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిపార్ట్మెంట్ అధికారి అమరాధ ప్రిన్సిపాల్ శివ రామిరెడ్డి పాల్గొన్నారు.

# ఉచితంగా ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే బీసీ



ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ఒక్కసారి మాట ఇచ్చారంటే ఎంత ఖర్చు అయినా మాట తప్పని వ్యక్తి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా పదవిలో ఉన్నా లేకున్నా ప్రతినిత్యం నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖలలో పాలు పంచుకుంటూ సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బనగానపల్లె ప్రజలగుండెల్లో చిరస్థాయిగా చరగని ముద్ర వేసుకున్నారు.బాబు ష్యూరిటీ – భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల, అవుకు , సంజామల, కోవెలకుంట్ల, బనగానపల్లె మండలాల్లో గ్రామ గ్రామాన విసృతంగా పర్యటించిన బీసీకి పలువురు దివ్యాంగులు ట్రై సైకిళ్లు లేక ఇబ్బందిపడుతున్నట్లు వారు దృష్టికి తీసుకురాగా అందుకు చలించిపోయిన ఆయన మానవతా హృదయంతో తన సొంత డబ్బులతో ట్రై సైకిళ్లు కొనిస్తానని జీవనోపాధికి తగిన సాయం చేస్తామని మాట ఇచ్చారు. ఈ మేరకు గురువారంనాడు ఇచ్చిన మాట ప్రకారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 12 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. దీంతో దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

# రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల పట్టాలను అందించిన ఘనత సీఎం జగన్‌దే

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఏ ముఖ్యమంత్రి ఇవ్వని రీతిలో మన రాష్ట్రంలో 31 లక్షల ఇండ్ల పట్టాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర జల వనరులశాఖ గౌరవ సలహాదారులు, మాజీ శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు.గురువారంతహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో జగనన్న ఇంటి స్థలాల బదలాయింపు దస్తావేజులనుఆయన చేతుల మీదుగా మహిళాలబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఇండ్ల పట్టాలు అందజేసినప్పటికీ అనుభవించే హక్కు మాత్రమే కల్పించాలని అమ్ముకునే హక్కును కల్పించలేదన్నారు. ప్రస్తుతం అందజేసిన పట్టా యజమానులకు ఉచితంగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతంఅందజేసినఇండ్ల పట్టాలను అమ్ముకోవచ్చని రుణం పొందవచ్చని గంగుల అన్నారు. మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే కుటుంబాలు బాగుంటాయన్నారు. ఎవరి సిఫార్సు లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ చేసిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వంఅన్నారు. ఆళ్లగడ్డలో అభివృద్ధి సంక్షేమం పూర్తిస్థాయిలో జరిగిందని ఈసారి ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యేగా తన కుమారుడు గంగుల బిజేంద్రారెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ప్రజలకు సేవ చేశామన్న ధైర్యంతోనే ముందుకెళ్తున్నామని తిరిగి మమ్ములను ఆశీర్వదిస్తే సేవ చేస్తామని గంగుల స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నజీర్ అహ్మద్, ఉప తహసిల్దార్ రాజీవ్ రెడ్డి, ఎన్నికల డిటి చంద్రశేఖరయ్య, ఆర్ఐ ప్రసాద్ లు, నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మాజీవిప్ గంగుల ప్రభాకర్ రెడ్డి

# బుగ్గనను ఇంటికి పరిమితం చేద్దాం

### డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



పూలమాలలతో కోట్లను సత్కరిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**డోన్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో శాశ్వతంగా ఇంటికే పరిమితం చేద్దామని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 2, 12వ వార్డులలో డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, ఆయన తనయుడు కోట్ల రాఘవేంద్రరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ అభివృద్ధి కోట్ల, కేఈ హయాంలోనే జరిగిందని, నేడు మంత్రి బుగ్గన ఆనాటి అభివృద్ధి పనులకు మెరుగులు దిద్దుతూ, అభివృద్ధి మాటున కమీషన్లు దండుకున్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో మంత్రి బుగ్గన హ్యాట్రిక్ విజయానికి గండికొట్టి ఇంటికి పరిమి తం చేద్దామన్నారు. డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని ఆయ న ఇంటింటి ప్రచారం చేశారు. చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకొని యువతకు భరోసా కల్పించే బాధ్యత తీసుకొని, రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దామన్నారు. యువత, కార్మికులు, ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటు వేస్తే డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శులు కోట్రికే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు లక్కసా గరం లక్ష్మిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఈ. కేశన్నగౌడ్, ఓబులాపురం శేషిరెడ్డి, దాదాభా ష, ఓంప్రకాష్, అలేబాద్ పరమేష్, కిరణ్‌యాదవ్, చిట్యాల మద్దయ్య, కేఈ.శ్యాం, వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



ఉత్సవ విగ్రహాలతో ఈ.వో , ఛైర్మెన్

**బనగానపల్లెరూరల్, న్యూస్‌:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ధ్వజారోహణముతో ఈ బ్రహ్మోత్సవాలను ప్రారంభించడం జరిగింది. ఆలయ ఈ.వో చంద్రశేఖర్ రెడ్డి, ఛైర్మెన్ తోట బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో గర్భాలయంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి విగ్రహాలకు అలంకార మడపలోని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలతోపాటు గణపతి పూజ, పుణ్యాహవాచనం, త్రిశూల చండీశ్వరార్చ, దీక్షా కంకణ ధారణను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభం వద్ద ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, వేద పండితులు కిశోర్ శర్మలు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఈ బ్రహ్మోత్సవాలకు సకల దేవులను ఆహ్వానించేందుకు వీలుగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాలక మండలి సభ్యులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరాముని రాజ్యం నంద్యాలలో తీసుకొస్తా

- ఇదా! అభివృద్ధి...శిల్పా ఇది నీ అభివృద్ధి
- నంద్యాలను అభివృద్ధి చేయండి... శిలా ఫలకాలకు సోకులు చేయడమేనా!
- బిజెపి ఇంటింటి ప్రచారం
- బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు


ఇంటింటి ప్రచారంలో అభిరుచి మధు

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీరాముని రాజ్యం నంద్యాలలో తీసుకొస్తానని బీజేపీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. బీజేపీ ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం విశ్వనగర్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు వివరించారు. నంద్యాలలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, రాముని రాజ్యం నంద్యాలలో వస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఒక వృద్ధురాలు మాట్లాడుతూ ఇంటికి లోన్ ఇస్తారని చెప్పి కాలం గడుస్తున్నా ఇప్పటికి లోన్ రాకపోవడంతో ఇళ్లు మరమ్మతులు చేసుకోలేక పరదాలు కప్పుకొని జీవిస్తున్నామన్నారు. ఎండకు, చలికి ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి ప్రతి రోజు ఇది అభివృద్ధి కాదా! అని పోస్టింగ్‌లు పెడుతున్నారని, నీ హయాంలో ఇదేనా అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం 50వేల టిడ్కో గృహాలు నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందని ముఖ్యమంత్రి జగన్ పేదల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విశ్వనగర్‌లో రోడ్లపై కసువు ఊడ్చేవారు లేరన్నారు. కాల్వల్లోని మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని ఇది శిల్పా అభివృద్ధా అని ఎద్దేవా చేశారు. 20 ఏళ్లుగా అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి ఇదేనా! అని ప్రశ్నించారు. స్వాతంత్ర్య సమరయోధులు, భారతరత్న అవార్డు అందుకున్న అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ శిలా ఫలకానికి వైసీపీ రంగులు వేసుకొని నాలుగు వైపులా శిల్పా అని పేరు పెట్టి సోకులు చేసుకోవడమే తప్ప అభివృద్ధి ఎక్కడా! అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా మార్చుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వానికి ఇంత కన్నా సిగ్గు ఇంకొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిరెడ్డి, స్వాతి, ఉపేంద్రరెడ్డి, గురుబ్రహ్మ, ప్రకాష్‌గౌడ్, వాణి, మద్దిలేటి, వంశీ, రామకృష్ణారెడ్డి, మధురామ్ తదితరులు పాల్గొన్నారు.


ఇదా అభివృద్ధి అంటూ ప్రశ్నిస్తున్న అభిరుచి మధు


ప్రజలతో మాట్లాడుతున్న టీజీ భరత్

# ఈ ఎన్నికల్లో స్వార్థపరులను సాగనంపాలి: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** 2024 ఎన్నికల్లో స్వార్థపరులకు చరమగీతం పాడాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం 5వవార్డులోని నిమిషాంబ దేవి ఆలయం వద్ద నుంచి టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిత్తారివీధిలో పర్యటించి 6గ్యారంటీ కరపత్రాలను ప్రజలకు అందించి మాట్లాడారు. వ్యక్తిగతంగా సంపాదించుకునేందుకు రాజకీయాల్లో వచ్చిన ఈ నాయకులను ఇక నుంచి నమ్మవద్దన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న తనను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కర్నూలు అభివృద్ధి తప్ప తనకు మరొక ఉద్దేశ్యం లేదన్నారు. నగర వాసులు ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బాలు, చెన్నారెడ్డి, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, లలితమ్మ, నరేష్, సురేష్, మంజుల, లక్ష్మి, సుశీలమ్మ, నాగరాజు, హిదాయత్, హేమలత, షఫిఉల్లా, కళ్యాణి, ఎజాస్, ముక్తార్, నాగరాజు, హరిత, సికిందర్, వసుంధర, ఇంద్రజ, నరేష్, జనసేన పార్టీ జనసైనికులు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, కిరణ్, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకుడు కోనేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




# కర్నూలు కలెక్టరేట్ ఆధునీకరణ సంతోషదాయకం

- పరిపాలనపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది
- కలెక్టరేట్ పక్కన ప్రాంతాన్ని మోడరన్ ఏరియాగా తీర్చిదిద్దుదాం
- ఆధునీకరించిన కలెక్టర్ భవనాలను ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య


ప్రారంభిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలోనే కర్నూలు కలెక్టర్ కార్యాలయాన్ని భవనాన్ని ఉత్తమంగా ఉండేలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, వాణిజ్య పన్నుల నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. కలెక్టరేట్ భవన మరమ్మతుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 8కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన కర్నూలు కల్టరేట్ భవనాన్ని గురువారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 30ఏళ్ల కింద నిర్మించిన కలెక్టరేట్ కాంప్లెక్స్‌ను ఆధునీకరించి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పరిపాలన మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనని పేర్కొన్నారు. అదే విధంగా సునయన ఆడిటోరియంను కంట్రీ క్లాస్ ఆడిటోరియంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో మరో రూ. 12కోట్లతో కలెక్టరేట్ చుట్టూ ఉండే ఏ క్యాంప్ ప్రాంతాన్ని మోడ్రన్ ఏరియాగా తీర్చిదిద్దుతామన్నారు. డిజైన్ కూడా రాష్ట్రంలోనే బెస్ట్ ఆర్కిటెక్ట్స్‌తో చేయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 30ఏళ్ల తర్వాత కర్నూలు కలెక్టరేట్‌కు మరొక కొత్త రూపం తీసుకరావడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా వారానికి ఒక ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టును సీఎం ప్రారంభిస్తున్నారన్నారు. మొదట రూ. 8కోట్లతో పునరుద్ధరించిన కలెక్టరేట్ భవనాన్ని ఫోటోల ద్వారా ఆర్థిక శాఖ మంత్రి మంత్రికి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీ మధుసూదన్, జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, జేసీ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, డీఆర్వో మధుసూదన్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


వివరిస్తున్న కలెక్టర్ జి.సృజన




